# అమెరికా లో ఉన్నత విద్యాభ్యాసం - F- 1 స్టూడెంట్ వీసా కొరకు మార్గదర్శకాలు

రచయిత



డాక్టర్ ప్రసాద్ తోటకూర

పూర్వ అధ్యక్షులు, తానా

(817) 300-4747 (M)

prasadthotakura@gmail.com

## అమెరికా లో ఉన్నత విద్యాభ్యాసం - F- 1 స్టూడెంట్ వీసా కొరకు మార్గదర్శకాలు:

1. అమెరికా లోని యూనివర్సిటీ లను ఎంచుకోవడం ఎలా?:

- ❖ మీరు ఎంచుకున్న యూనివర్సిటీ మరియు కోర్సు గుర్తింపు పొందినవో లేదో సరి చూసుకోండి. కొన్ని సందర్భాలలో యూనివర్సిటీ గుర్తింపు పొందియున్నా, కొన్ని కోర్సులు గుర్తింపు పొంది ఉండకపోవచ్చు.
- ❖ అమెరికాలోని యూనివర్సిటీలు **'US ఫెడరల్ గవర్నమెంట్'** చే కానీ లేదా **'కౌన్సిల్ ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్ అక్రిడిటేషన్'** చే గానీ గుర్తింపు పొంది ఉండాలి.

## 2. అమెరికా డిపార్టుమెంటు అఫ్ ఎడ్యుకేషన్ చే గుర్తించబడిన ఏజెన్సీల జాబితా :

- ❖ ఈ దిగువ పేర్కొన్న ఏజెన్సీలు యూనివర్సిటీల గుర్తింపును నిర్ణయిస్తాయి.

| Accreditation Agency | Scope of Recognition |
|---|---|
| Accrediting Commission of Career Schools and Colleges | US Nationwide |
| Accrediting Council for Continuing Education and Training | US Nationwide |
| Accrediting Council for Independent Colleges and Schools | US Nationwide |
| Council on Occupational Education | US Nationwide |
| Distance Education Accrediting Commission | US Nationwide |
| Middle States Commission on Higher Education | Institutions of higher education in Delaware, the District of Columbia, Maryland, New Jersey, New York, Pennsylvania, Puerto Rico and the U.S. Virgin Islands. |
| Middle States Commission on Secondary Schools | Institutions in Delaware, Maryland, New Jersey, New York, Pennsylvania, the Commonwealth of Puerto Rico, the District of Columbia and the U.S. Virgin Islands. |
| | |
| New England Association of Schools and Colleges, Commission on Institutions of Higher Education | Institutions of higher education in Connecticut, Maine, Massachusetts, New Hampshire, Rhode Island and Vermont. |
| New York State Board of Regents and the Commissioner of Education | Institutions of higher education in New York. |

| | |
|---|---|
| North Central Association of Colleges and Schools, The Higher Learning Commission | Institutions of higher education in Arizona, Arkansas, Colorado, Illinois, Indiana, Iowa, Kansas, Michigan, Minnesota, Missouri, Nebraska, New Mexico, North Dakota, Ohio, Oklahoma, South Dakota, West Virginia, Wisconsin and Wyoming. |
| Northwest Commission on Colleges and Universities | In Alaska, Idaho, Montana, Nevada, Oregon, Utah and Washington. |
| Southern Association of Colleges and Schools, Commission on Colleges | In Alabama, Florida, Georgia, Kentucky, Louisiana, Mississippi, North Carolina, South Carolina, Tennessee, Texas and Virginia. |
| Transnational Association of Christian Colleges and Schools, Accreditation Commission | Christian postsecondary institutions in the United States. |
| Western Association of Schools and Colleges, Accrediting Commission for Community and Junior Colleges | In California, Hawaii, the United States territories of Guam and American Samoa, the Republic of Palau, the Federated States of Micronesia, the Commonwealth of the Northern Mariana Islands and the Republic of the Marshall Islands. |
| Western Association of Schools and Colleges, Senior Colleges and University Commission | In California, Hawaii, the United States territories of Guam and American Samoa, the Republic of Palau, the Federated States of Micronesia, the Commonwealth of the Northern Mariana Islands and the Republic of the Marshall Islands. |

## 3. గుర్తింపు పొందిన యూనివర్సిటీల యొక్క వివరములు :

- అమెరికా డిపార్టుమెంటు అఫ్ ఎడ్యుకేషన్ తమ గుర్తింపు పొందిన యూనివర్సిటీలు మరియు కోర్సుల సవివర జాబితా ను ఎప్పటికప్పుడు విడుదల చేస్తూ ఉంటుంది. గుర్తింపు పొందిన యూనివర్సిటీల ప్రస్తుత జాబితా కొరకు ఈ క్రింది లింకును క్లిక్ చేయండి.....

http://www.prasadthotakura.com/services/accrediteduniversitiesprograms.pdf

లేదా

❖ మీరు ఎంచుకున్న యూనివర్సిటీ గుర్తింపు కలిగి ఉందో లేదో తెలుసుకోవడం కోసం ఈ క్రింది లింకును కూడా క్లిక్ చేయవచ్చు.....

http://www.chea.org/search/search.asp

## 4. యూనివర్సిటీ లలో ప్రవేశం పొందుటకు కావలసినవి:

❖ మీరు చదువగోరు యూనివర్సిటీ ఎంచుకున్న తరువాత, ఖచ్చితంగా ప్రవేశ ప్రక్రియ గురించిన పూర్తి వివరాలు తెలుసుకోవలెను. ప్రతి యూనివర్సిటీకి ప్రవేశ ప్రక్రియ విధానాలు వేరు వేరుగా ఉంటాయి.
❖ మీ అకడమిక్ డిగ్రీ తో పాటు TOFEL/GRE/GMAT స్కోర్స్ కూడా మీ దగ్గర ఉంచుకోవలెను.

## 5. దరఖాస్తు:

❖ దరఖాస్తు మరియు కావలసిన సమాచారము కొరకు మీరు ఎంచుకున్న యూనివర్సిటీని సంప్రదించవలెను.
❖ మీరు సంపాదించిన డిగ్రీని ఈ క్రింది జాబితాలోని ఏదైన ఒక ఎడ్యుకేషనల్ క్రిడేన్షియల్ ఎవాల్యుయేషన్ ఏజెన్సీకి పంపి మీ డిగ్రీ usa లో ఏ డిగ్రీ తో సమానమో తెల్సుకోండి.

## 6. ఎడ్యుకేషనల్ క్రిడేన్షియల్ ఇవాల్యువేషన్ ఏజెన్సీల జాబితా:

| Name | Contact Information |
|---|---|
| AACRAO Foreign Credential Evaluation Service, Washington DC | Tel: 1-202-296-3559<br>Email: oies@aacrao.org |
| ACREVS Inc. (Academic & Credential Records, Evaluation & Verification Service), CA | Tel: 1-408-719-0015<br>Tel: 1-866-583-4834 (toll free)<br>Email: info@acrevs.com |
| Astar Education Institute, VA | Tel: 703-368-6838<br>Tel: 202-628-8226<br>Email: admissions@astarinstitute.org |
| Center for Applied Research Evaluation & Education, Inc., CA | Tel: 1-562-430-1105<br>Email: evalcaree@earthlink.net |
| E-Valuate, VA | Email: danand@e-valuate.com |

| | |
|---|---|
| Educational Credential Evaluators, Inc. (ECE), WI | Tel: 1-414-289-3400<br>Email: eval@ece.org |
| Education Evaluators International, Inc., RI | Tel: 1-401-521-5340<br>Email: eval@educei.com |
| Education International, Inc. , MA | Tel: 1-781-235-7425<br>Email: edint@gis.net |
| Educational Records Evaluation Services (ERES), CA | Tel: 1-916-921-0790<br>Email: edu@eres.com |
| Evaluation Service, Inc. (ESI), IL | Tel: 1-847-477-8569<br>Email: info@evaluationservice.net |
| The Foreign Academic Credentials Service, Inc., IL | Tel: 1-618-288-1661<br>Email: FACS@aol.com |
| Foreign Credentials Service of America, TX | Email: FCSA@jump.net |
| The Foreign Educational Document Service, CA | Tel: 1-209-948-6589 |
| Foundation for International Services, Inc., WA | Tel: 1-425-248-2255<br>Email: info@fis-web.com |
| | |
| Global Credential Evaluators, Inc. (GCE), TX | Tel: 1-512-528-0908<br>Tel: 1-804-639-3660<br>Email: gce@gcevaluators.com |
| International Consultants of Delaware, Inc., DE | Tel: 1-302-737-8715<br>Email: icd@icdel.com |
| International Education Research Foundation Inc., Credentials Evaluation Service (IERF-CES), CA | Tel: 1-310-258-9451<br>Email: info@ierf.org |
| Josef Silny & Associates, International Education Consultants, FL | Tel: 1-305-273-1616<br>Email: info@jsilny.com |
| Knowledge Company, VA | Tel: 1-703-359-3520<br>Email: tkco@knowledgecompany.com |
| Spantran Educational Services, Inc., TX | Tel: 1-713-266-8805 |

| | |
|---|---|
| | Tel: 1-646-475-2570 |
| Word Communication International, AZ | Tel: 1-602-265-0678<br>Email: evaluations@earthlink.com |
| World Education Services (WES), NY | Tel: 1-800-WES-3895<br>Email: info@wes.org |

## 7. ఆర్థిక వనరులు:

- మీరు అమెరికాలో విద్యాభ్యాసం చేయుటకు అవసరమయ్యే ఖర్చులను ముందుగానే అంచనా వేసుకొని ఆర్థిక వనరులను సమకూర్చుకొని ఉండాలి.
- **ప్రైవేటు సంస్థల ద్వారా ఆర్థిక చేయూత:** అమెరికాలోని కొన్ని ప్రైవేటు సంస్థలు మరియు నాన్-ప్రాఫిట్ సంస్థలు అర్హత కలిగిన విద్యార్థులకు కొంతవరకు ఆర్థికంగా సహాయం చేయవచ్చు. మరింత సమాచారము కొరకు ఈ క్రింది వెబ్ సైట్ ను సందర్శించండి.

  http://grantspace.org/tools/knowledge-base/Individual-Grantseekers/Students/funding-for-international-students

- **యూనివర్సిటీ ల ద్వారా ఆర్థిక చేయూత:** కొన్ని యూనివర్సిటీలు అంతర్జాతీయ విద్యార్థులకు చేయూత నందించడానికి తమ స్వంత ఆర్థిక వనరులను కలిగి ఉంటాయి. మీరు ఎంచుకొన్న యూనివర్సిటీ ఇటువంటి సదుపాయము అందిస్తున్నదో లేదో ఆ యూనివర్సిటీ అధికారులను సంప్రదించి తెలుసుకోవచ్చు.

## 8. వ్యయ ప్రణాళిక అంచనా:

- అమెరికాలో మీ మొత్తం విద్యాభ్యాసం, వసతి మరియు ఆహార ఖర్చుల వివరాలను ముందే అంచనా వేసుకోండి.
- కొన్ని సాధారణ ఖర్చుల వివరాలు:
  - దరఖాస్తు & టెస్టు ఫీజులు
  - ట్యూషన్ ఫీజులు
  - పుస్తకాలు, అమెరికా ప్రయాణపు ఖర్చులు
  - వసతి మరియు ఆహారపు ఖర్చులు
  - యూనివర్సిటీ సెలవు దినాలలోఅదనపు ఖర్చులు
  - దుస్తులు
  - వ్యక్తిగత ఖర్చులు
  - హెల్త్ ఇన్సూరెన్సు
  - ఆటో ఇన్సూరెన్సు(అవసరమైతే)

## 9. స్టూడెంట్ వీసా:

- స్టూడెంట్ వీసాలు రకాలు:
  - **F-1 స్టూడెంట్** వీసా : అమెరికాలో విద్యాభ్యాసం కొరకు.
  - J 1-వీసా: US లో ఎక్స్చేంజి విజిటర్ ప్రోగ్రాం లో పాల్గొనేందుకు.
  - M-1 వీసా: వృత్తివిద్యా కోర్సుల కోసం.
- మీరు పంపిన దరఖాస్తును పరిశీలించిన తరువాత ఆ యూనివర్సిటీ లో మీరు చదవడానికి అర్హులైతే మీకు ఆ యూనివర్సిటీ I-20 ఫారంను అందిస్తుంది.
- మీ I-20 లో పేరుకొన్న మీ పేరు, పుట్టిన తేది తదితర వివరాలు మీ పాస్ పోర్ట్ లోని వివరాలతో సమానంగా ఉన్నాయో లేదో సరి చూసుకోండి.

- వీసా దరఖాస్తు కొరకు I-901 ఫీజు చెల్లించవలెను. ఈ దరఖాస్తు మీరు ఆన్లైన్ ద్వారా పూరించవచ్చును. ఆ ఫీజు చెల్లించుటకు ఈ క్రింది లింకును క్లిక్ చేయండి.....
  https://fmjfee.com/i901fee/desktop/students/formSelection.htm

- I-901 ఫీజు చెల్లించి, రశీదు పొందిన తరువాత F-1 స్టూడెంట్ వీసా కొరకు US కాన్సులేట్ లేదా US ఎంబసీకి దరఖాస్తు చేసుకోనవచ్చును.

**గమనిక:**
గుర్తింపు పొందిన యూనివర్సిటీలు తాము విదేశీ విద్యార్థులను చేర్చుకుంటున్నామని I-17 ఫారం ద్వారా ముందుగా US హోమ్ ల్యాండ్ సెక్యూరిటీకి సమాచారం అందిస్తాయి. మీరు చేరబోవు యూనివర్సిటీ 1-17 ఫారం సమర్పించినదా లేదా అని ధృవీకరించుకోవడం కోసం ఈ క్రింది లింకును క్లిక్ చేయండి…..

www.prasadthotakura.com/FormI-17approveduniversities.pdf

## 10. వీసా ఇంటర్వ్యూ కొరకు అవసరమైన డాక్యుమెంట్లు తదితర వివరాలు:

- పాస్ పోర్టు: మీ పాస్ పోర్టు గడువు అమెరికాలో మీరు నివసించే కాలం కన్నా అదనపు ఆరు నెలల కాలపరిమితి కలిగి ఉండాలి.
- నాన్ ఇమ్మిగ్రాంట్ వీసా అప్లికేషను ఫారం DS-160 కొరకు ఈ క్రింది లింకు ద్వారా ఆన్ లైన్ లో పూర్తి చేయవచ్చు.....
  https://ceac.state.gov/genniv/
- అప్లికేషను ఫీజు చెల్లింపు, రశీదు: ఇంటర్వ్యూ కు హాజరు అయ్యే తేదీ కన్నా ముందే మీరు కట్టిన అన్ని ఫీజుల రశీదులను ఉంచుకోవలెను.

- ❖ ఫోటో: ఫారం DS-160 ఆన్ లైన్ లో పూరించే సమయంలో ఫోటో జత పరచి వలసి ఉంటుంది.
- ❖ సర్టిఫికేట్ అఫ్ ఎలిజిబిలిటీ ఫర్ F-1 స్టూడెంట్ వీసా: యూనివర్సిటీ మీకు పంపిన I-20 ఫారం మీ దగ్గర ఉంచుకోవలెను.
- ❖ వివిధ విద్యా సంస్థల ద్వార మీరు పొందిన డిగ్రీలు, మార్కుల జాబితాలు సర్టిఫికెట్లు మీ దగ్గర ఉంచుకోవలెను.
- ❖ TOFEL/GRE/GMAT స్కోర్ కార్డుల వివరాలను ఇంటర్వ్యూ కు మీ దగ్గర ఉంచుకోవలెను.
- ❖ అమెరికా లో మీ ఉన్నత విద్యాభ్యాసం ముగిసిన తరువాత మీరు తప్పనిసరిగా మీ స్వదేశం తిరిగి వెళ్ళవలసిన అవసరం ఉందని రుజువు చేయగలిగి ఉండాలి.
- ❖ మీ విద్యాభ్యాసం, వసతి, ప్రయాణ పు ఖర్చులకు సరిపడ ఆర్థిక వనరు లు మీ దగ్గర ఉన్నాయని ధృవపరచాలి.

## 11. వీసా ఇంటర్వ్యూకు హాజరు:

- ❖ మీ వీసా ఇంటర్వ్యూ సమయములో కాన్సులర్ ఆఫీసర్ మీరు పొందుపరచిన అన్ని డాక్యుమెంట్లను పరిశిలించి, మీరు అర్హులని భావిస్తే F-1 స్టూడెంట్ వీసా అందజేస్తారు.

## 12. మీ అమెరికా ప్రయాణము కొరకు తీసుకోవలసిన జాగ్రత్తలు:

- ❖ అమెరికా దేశంలో ప్రవేశం కొరకు మీరు చెల్లుబాటు కలిగిన పాస్ పోర్టు, F-1 స్టూడెంట్ వీసా ఒకసారి సరిచూసుకోండి.
- ❖ మీ పాస్ పోర్టు అమెరికాలో మీరు నివసించే కాలం కన్నా అదనపు ఆరు నెలలు కాలపరిమితి కలిగి ఉండాలి.
- ❖ మీరు పొందిన వీసా పై మీరు చేరబోవు యూనివర్సిటీ పేరు, వీసా క్లాసిఫికేషన్ సరిగ్గా ఉన్నాయో లేదో ఒకసారి సరిచూసుకోండి.
- ❖ F-1 స్టూడెంట్ వీసా పై మొదటిసారి అమెరికా దేశంలో ప్రవేశించబోవు విద్యార్థులు తమ కోర్సు మొదలయ్యే తేదీ కన్నా 30 రోజుల ముందుగా మాత్రమే దేశంలోకి అనుమతించబడతారు.
- ❖ మీ స్వదేశంలో మీరు F-1 స్టూడెంట్ వీసా పొందిన సమయంలో కాన్సులేట్ అధికారి మీకు అందించిన సీల్డ్ కవర్ ను అలాగే తెరవకుండా అమెరికా ఎయిర్ పోర్టు నందు సంబంధిత ఇమ్మిగ్రేషన్ ఆఫీసర్ కు అందించవలెను.

## 13. మీరు వ్యక్తిగతంగా మీ వద్ద ఉంచుకోవలసిన డాక్యుమెంట్లు:

- ❖ F-1 స్టూడెంట్ వీసా కలిగిన పాస్ పోర్టు (సీల్డ్ కవర్ తో సహా)
- ❖ ఫారం I-20 లేదా DS - 2019
- ❖ ఫారం I-797 - ఫీజు చెల్లించిన రసీదు

- ❖ అమెరికా లో మీ విద్యాభ్యాసం, వసతి మరియు భోజన సదుపాయాల ఖర్చులకు అవసరమయ్యే ఆర్థిక వనరులు మీరు కలిగి ఉన్నారని నిరూపించే అన్ని రకాల డాక్యుమెంట్లు.
- ❖ ట్యూషన్ ఫీజ రశీదులు.
- ❖ అవసరమైన మీ విద్యా సంబంధిత పత్రాలు.
- ❖ మీరు చేరబోవు యూనివర్సిటీ లో మీరు ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపిన డేసిగ్నటేడ్ స్కూల్ ఆఫిషియల్ (DSO) లేదా రెస్పాన్సిబుల్ ఆఫీసర్ (RO) పేరు మరియు వారి వివరాలు.

## 14. అమెరికా లో నివసిస్తున్నప్పుడు పాటించవలసినవి:

- ❖ అమెరికా దేశంలో ప్రవేశించిన తరువాత సోషల్ సెక్యూరిటీ నంబరు కొరకు మీరు దరఖాస్తు చేసుకొనవచ్చును.
- ❖ అర్హత కలిగినచో, డ్రైవింగ్ లైసెన్సు కూడా పొందవచ్చును. (కొన్ని రాష్ట్రాలు మీరు కలిగి ఉన్న ఇంటర్నేషనల్ డ్రైవింగ్ లైసెన్సు ను అనుమతిస్తాయి).
- ❖ అమెరికా లో నివసిస్తున్నప్పుడు మీరు తీసుకోవలసిన జాగ్రత్తలను తెలుసుకోవడం కోసం ఈ క్రింది లింకును క్లిక్ చేయండి.....

http://prasadthotakura.com/SafetyGuidelines.pdf

## 15. స్టూడెంట్ గా ఉన్న సమయంలో ఉపాధి అవకాశాలు:

- ❖ F-1 స్టూడెంట్ వీసా కలిగి ఉన్న విద్యార్థులు ఎవరూ కూడా యూనివర్సిటీ పరిధి దాటి ఉద్యోగం చేయకూడదు.
- ❖ యూనివర్సిటీ ప్రాంగణం లో ఉద్యోగం చేసే వెసులుబాటు ఉంటే - వారానికి 20 గంటలకు మించి ఉద్యోగం చేయరాదు.
- ❖ F-1 స్టూడెంట్ వీసా విద్యార్థులు అమెరికా దేశంలో తమ కోర్సు పూర్తి కాలము మరియు 60 రోజులు అదనంగా మాత్రమే ఉండడానికి అర్హులు.
- ❖ ఐతే -- సైన్స్, ఇంజనీరింగ్, టెక్నాలజీ, & మేనేజమేంట్ విద్యార్థులు ఆప్షనల్ ప్రాక్టికల్ ట్రైనింగ్ (OPT) నిమిత్తము తొలుత 12 నెలలు, తరువాత అదనంగా 17 నెలలు ఉండడానికి అర్హులు.
- ❖ F-1 స్టూడెంట్ వీసా విద్యార్థులు తమకు జారీ చేసిన I-20 ఫారం లోని గడువు ముగిసేలోగా తమ చదువు పూర్తి చేయవలెను.

## 16. అమెరికా ఎయిర్ పోర్టు లో పోర్ట్ అఫ్ ఎంట్రీ ఇంటర్వ్యూ:

- ❖ అమెరికా లో దిగిన తరువాత ఎయిర్ పోర్టు లో ఇమ్మిగ్రేషన్ అధికారులు మీ అకడేమిక్ ప్లాన్స్, ఆర్థిక వనరులకు సంబంధించిన ఇంటర్వ్యూ ను నిర్వహిస్తారు.
- ❖ మీరు జతపరచిన అన్ని డాక్యుమెంట్ల వివరాలకు సరిపోయేట్టుగా, మీరు తడబాటు లేకుండా సరైన సమాధానాలు ఇవ్వవలెను.

❖ మీరు మీ విద్యాభ్యాస కాలంలో ఆర్థిక అవసరాల కొరకు యూనివర్సిటీ పరిధి దాటి ఎటువంటి ఉద్యోగము చేయబోమని ఖచ్చితమైన సమాధానము ఇవ్వవలెను.

రచయిత గురించి:

**డాక్టర్ ప్రసాద్ తోటకూర (డల్లాస్, టెక్సాస్) అమెరికాలో 30 సంవత్సరాలు పైగా నివసిస్తున్నారు. తానా పూర్వ అధ్యక్షులు. ప్రముఖ ప్రవాస భారతీయ నాయకులు.**

Disclaimer: పైన అందించిన సమాచారం వివిధ ప్రామాణికమైన వనరుల నుండి సేకరించబడినది. పైన పేర్కొన్న నియమ నిభందనలు తరచూ మారవచ్చు. సరైన తాజా సమాచారం ఎప్పటికప్పుడు తెలుసుకొని ధృవీకరించుకోండి.